జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
వరంగల్
ములుగు - మహబూబాబాద్
జనగామ - జయశంకర్ భూపాలపల్లి - హన్మకొండ
శనివారం | 21 | ఫిబ్రవరి | 2026 • పేజీలు : 5



# డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**హనుమకొండ ఫిబ్రవరి 20, (ప్రజాజ్యోతి):** హనుమకొండ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు తాగునీరు, వీధి దీపాలు, డ్రైనేజీ, తదితర మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు గృహ నిర్మాణ, ఆర్ అండ్ బి, మున్సిపల్ శాఖల అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. శుక్రవారం హంటర్ రోడ్డు న్యూశాయంపేట, హనుమకొండ అంబేద్కర్ నగర్ లలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. బ్లాక్ లుగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కలెక్టర్ పరిశీలించి తాగునీరు, విద్యుత్, సీసీ రోడ్లు, నీటి సంపులు, వాటర్ ట్యాంకులు, డ్రైనేజీలు, తదితర మౌలిక సదుపాయాలను కలెక్టర్ పరిశీలించి అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. న్యూ శాయంపేటలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు సంబంధించి వాటర్ సప్లై, ట్యాంకులు ఉన్నాయా అని, ట్రయల్ రన్ చేశారా అని అడిగి తెలుసుకున్నారు. హనుమకొండ అంబేద్కర్ నగర్లో డబుల్ బెడ్ రూమ్

మిగతా 2 లో...

# దుబాయ్‌లో మాన్సింగ్ తండా వాసి మృతి



2 లో...

# బాధితుల పట్ల తక్షణ చర్యలు తీసుకోవాలి

జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్



**మహాముత్తారం,ఫిబ్రవరి 20. ప్రజాజ్యోతి:** జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ శుక్రవారం అడవి ముత్తారం పోలీస్ స్టేషన్ ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి మావోయిస్టు ప్రాబల్య ప్రాంతం కనుక సిబ్బంది అందరూ అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితుల పట్ల తక్షణ చర్యలు తీసుకోవాలని మధ్యవర్తుల జోక్యం లేకుండా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ మహేందర్ కుమార్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

- డబ్బు ఉంది ఏదైనా చేస్తాం..
- అధికారం మాదే బయటకు వెళ్లకుంటే అంతు చూస్తాం..
- బడా రాయుళ్ల బెదిరింపులు...

2 లో..




# రెచ్చి పోతున్న... భూ కబ్జాదారులు

డబ్బుంది, రాజకీయ అండ ఉంది ఏదైనా చేస్తాం. భూకబ్జా రాయుళ్ళు బేంబేలెత్తుతున్న కొనుగోలు దారులు. ఏటూరునాగారం లో భూములు కొనడమే నేరమా? కొనుగోలుదారులకు హక్కువుండదా? భూ కబ్జా దందాకు రాజకీయ అండా? మారింది. గత 40సంవత్సరాల నుండి సాగు అయినా మాదే పెత్తనం.. అంటూ భూ కబ్జాదారులు ఆగడాలు రోజు రోజుకు మితి మీరాడం తో అధికారులను అశ్రయిస్తున్న బాధితులు.

• ఏటూర్ నాగారం, ప్రజాజ్యోతి

- పక్కదారి పడుతున్న రేషన్ బియ్యం, పట్టించుకోని రెవెన్యూ అధికారులు, విజిలెన్స్ కమిటీ
- రేషన్ దుకాణాలే ...కొనుగోలు కేంద్రాలా?
- ఆహార భద్రత కమిటీలు మండలంలో పనిచేస్తున్నాయా?
- 10 నుండి 15 రూపాయలకు కిలో సన్న బియ్యం కొనుగోలు చేస్తూ బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్న డీలర్లు
- పైసలు కావాల... బియ్యం కావాలా అని కార్డుదారులను బాహాటంగానే అడిగి కొంటూన్న డీలర్లు
- డీలర్ల కు స్వర్గధామం గా మారుతున్న సన్న బియ్యం పంపిణీ
- ఫోను కొట్టు... తంబు పెట్టు... పైసలు పట్టు ...







# రేషన్ డీలర్ల.... రూటే సపరేటు

2 లో..

• రాయపర్తి, ప్రజాజ్యోతి

# ఆకేరు వాగుపై చెక్ డ్యామ్ పనులు పరిశీలన

- రైతులకు సాగునీటి కష్టాలు తీరడమే ప్రధాన లక్ష్యం : ఎమ్మెల్యే నాగరాజు



2 లో...

## డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

(మొదటి పేజీ తరువాయి...)



ఇండ్ల నివాసులతో కలెక్టర్ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బిల్డింగ్ పై ఉన్న వాటర్ ట్యాంక్ ను కలెక్టర్ పరిశీలించి నీటి సమస్యను వారిని అడిగి తెలుసుకున్నారు. వాటర్ ట్యాంకు సంబంధించిన పైప్ లైన్ కు ఆన్ ఆఫ్ పెట్టించాలని ఇండ్లవాసులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అక్కడే ఉన్న ఆర్ అండ్ బి, మున్సిపల్ అధికారులను సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా రోడ్లు, డ్రైనేజీలను అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించి ఇండ్ల నివాసులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు సంబంధించి మౌలిక సదుపాయాలను కల్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇళ్ళ సముదాయంలో వీధి దీపాలను ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. తాగునీరు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణ శాఖ పీడీ సిద్దార్థ నాయక్, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, జీడబ్ల్యుఎంసి కాజీపేట డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్, కాజీపేట, హనుమకొండ తహసీల్దార్లు రాజు, రవీందర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## దుబాయ్ లో మాన్సింగ్ తండా వాసి మృతి



**తరిగొప్పుల ఫిబ్రవరి 20 ప్రజాజ్యోతి :** తరిగొప్పుల మండల కేంద్రంలోని మాన్సింగ్ తండా గ్రామానికి చెందిన భూక్యా శ్రీను (46, తండ్రి: కిషన్) విదేశాల్లో దురదృష్టవశాత్తు మృతి చెందడం గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. గురువారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో మృతుని ఫోన్ నుండి చివరి కాల్ నంబర్‌కు ఫోన్ చేయగా, అతని కుమారుడికి ఈ విషాద సమాచారం అందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. భూక్యా శ్రీను సుమారు సంవత్సరం క్రితం కుటుంబ పోషణ కోసం విదేశాలకు వెళ్లి అక్కడ కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కుటుంబానికి అండగా నిలవాలనే ఆశతో వెళ్లిన శ్రీను అక్కడే కన్నుమూయడం కుటుంబ సభ్యులను తీవ్ర శోకసంద్రంలోకి నెట్టింది. మృతునికి ఇద్దరు కుమారులు ఉన్నారు. తల్లి విజయతో పాటు భార్య, పిల్లలు దిక్కుతోచని స్థితిలో బోరున విలపిస్తున్నారు. ఇంటి పెద్దను కోల్పోయిన బాధతో కుటుంబం కన్నీరుమున్నీరుగా మారింది. వారి ఆర్తనాదాలు గ్రామ ప్రజల హృదయాలను కలచివేస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి మృతదేహాన్ని స్వస్థలానికి తీసుకురావాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చొరవ తీసుకుని తమ భర్త పార్థివ దేహాన్ని భారత్‌కు తీసుకురావాలని మృతుని భార్య కన్నీరుతో విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనతో మాన్సింగ్ తండా గ్రామం అంతా విషాదంలో మునిగిపోయింది. కుటుంబానికి ధైర్యం చెప్పేందుకు గ్రామస్తులు, బంధువులు తరలివచ్చి తమ సానుభూతిని వ్యక్తం చేస్తున్నారు.

## ఆకేరు వాగుపై చెక్ డ్యామ్ పనులు పరిశీలన



**వర్ధన్నపేట ఫిబ్రవరి 20, ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఆకేరు వాగుపై రూ.65 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన చెక్ డ్యామ్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే నాగరాజు శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్న ఆయన, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు..వర్ధన్నపేట పట్టణంతో పాటు పరిసర గ్రామాలలో భూగర్భ జలమట్టాలను పెంచడం, రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చూడడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఆకేరు వాగుపై నిర్మిస్తున్న ఈ చెక్ డ్యామ్ వల్ల వందలాది ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు, వేసవికాలంలో పశువులకు తాగునీటి కొరత తగ్గుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు... గత పదేళ్లలో ఆకేరు వాగు అభివృద్ధిని పట్టించుకోలేదని విమర్శించిన ఆయన, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాగు పునరుద్ధరణపై ప్రత్యేక దృష్టి సారించి తక్షణమే రూ. 65 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, నియోజకవర్గంలోని పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులన్నింటినీ ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, నీటిపారుదల శాఖ అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెచ్చిపోతున్న భూ కబ్జాదారులు



**ఏటూర్ నాగారం ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి :** డబ్బుంది, రాజకీయ అండ ఉంది ఏదైనా చేస్తాం. భూకబ్జా రాయుళ్ళు బేంబేలెత్తుతున్న కొనుగోలుదారులు. ఏటూరునాగారం లో భూములు కొనడమే నేరమా? కొనుగోలుదారులకు హక్కువుండదా? భూకబ్జా దందాకు రాజకీయ అండా? మారింది. గత 40సంవత్సరాల నుండి సాగు అయినా మాదే పెత్తనం. అంటూ భూ కబ్జాదారులు ఆగడాలు రోజురోజుకు మితి మీరాడం తో అధికారులను ఆశ్రయిస్తున్న బాధితులు. బోరున విలపిస్తున్నారు. కష్ట పడి చెమటోడ్చి రూపాయి రూపాయి కూడగట్టుకొని 4 దశాబ్దాల క్రితం కొనుగోలు చేసిన భూముల పై కన్ను వేసిన కబ్జా దారులు బాధితులను భయపెడుతూ భూములు ఆక్రమించుకొని అక్రమ సంపాదనే ధ్యేయం గా పావులు కదుపుతున్నారు.

**హైకోర్టు ఆదేశాలు ఉన్నా రెవెన్యూ మౌనం ఎందుకు?**

గత 40ఏళ్ల కష్టం మీద నిలిచిన కష్టం జామాయిలు తోట దొంగల పాలు చట్టబద్ధ పత్రాలు ఉన్నా ఇక్కడ నడవవ్ కోర్టు ఆదేశాలు లెక్కచేయరు ఇవన్నీ ఉన్నప్పటికీ భూ కబ్జా దందా ఆగకపోవడం వెనుక రాజకీయ అండ ఉందా? అనే ప్రశ్నలు ఇప్పుడు జిల్లాలో చర్చనీయాంశమవుతున్నాయి. నాలుగు దశాబ్దాల క్రితం చట్టబద్ధంగా కొనుగోలు చేసిన వ్యవసాయ భూమిలో నిరంతర సాగు చేస్తూ వచ్చారు. అయితే ఇటీవల కొందరు వ్యక్తులు అక్రమంగా ప్రవేశించి జామయిలు తోట ను ధ్వంసం చేసి, తప్పుడు పట్టాలతో భూమిని ఆక్రమించుకోవడానికి ప్రయ త్నం చేస్తున్నారని ఏటూరునాగారం లో పెద్ద చర్చ జరుగుతుంది. గతంలో బొప్పన కోటినాగయ్య అనే వ్యక్తికి తండ్రి నుండి వారసత్వంగా వచ్చిన ఇంటి స్థలం మాదే అని తప్పుడు పత్రా లు సృష్టించడంతో అప్పుడు గ్రామ ప్రజలు ఆ నయిమ్ గ్యాంగ్ ని రోడ్డుపై ఉరికించి కొట్టారు. మళ్ళీ ఇప్పుడు వ్యవసాయ భూములపై కళ్ళు పడ్డాయి. కాజేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు.

**హైకోర్టు స్పష్టంగా చెప్పినా అమలు శూన్యం.**

బాధితురాలు కోర్టును ఆశ్రయించగా, తెలంగాణ హైకోర్టు అక్రమంగా జారీ చేసిన పట్టాలను హోల్డ్ లో ఉంచి, వాటిని రద్దు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం. అయితే ప్రశ్న ఏమిటంటే హైకోర్టు ఆదేశాల అమలు ఎందుకు ఆలస్యం అవుతోంది? జిల్లా రెవెన్యూ యంత్రాంగం ఎందుకు నిర్లక్ష్యం ప్రదర్శిస్తోంది?



**రెవెన్యూ శాఖపై అనుమానాల మబ్బులు**

అక్రమ పట్టాలు జారీ కావడంలో లోప లి సహకారం ఉందా? రాజకీయ ఒత్తిళ్ల వల్లే అధికారులు చర్యలు తీసుకోవడంలో వెనుకంజ వేస్తున్నారా? కోర్టు ఆదేశాలు ఉన్నా అమలు జరగకపోతే బాధ్యత ఎవరిది? జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి మండల స్థాయి రెవెన్యూ అధికారుల వరకు ఈ వ్యవహా రం పై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. రాజకీయ అండ లేకుండా కబ్జా సాధ్య మా? ఇదే విధంగా పోతే ఎటు దారితీస్తుందో అని ప్రజల ఆందోళన. స్థానికంగా భూ కబ్జా దందా రాజకీయ అండతోనే సాగుతోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికార పార్టీ నాయకుల పేర్లు వినిపిస్తున్నాయనే చర్చ జరుగుతోంది. నిజంగా ఎవరి ఆశీర్వాదం లేకుండా ఇంత ధైర్యంగా కోర్టు ఆదేశాలను కూడా లెక్కచేయకుండా వ్యవహరించగలరా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. రైతు భద్రత ప్రశ్నార్థకం. అక్ర మ పట్టాదారులు రెచ్చిపోతూ బాధితురాలిని బెదిరిస్తున్నారని సమాచారం. తన హక్కు కోసం పోరాడుతున్నప్పుడు ప్రభుత్వ యంత్రాంగం ఎందుకు రక్షణ కల్పించడం లేదు? ఈ వ్యవహారంలో తక్షణం అమలు చేయాల్సినవి, హై కోర్టు ఆదేశాల తక్షణ అమలు చేసి అక్ర మ పట్టాలపై పూర్తి స్థాయి విచారణ చేపట్టాలి సంబంధిత రెవెన్యూ అధికారుల బాధ్యత నిర్ధారణ, బాధితురాలికి పోలీసు రక్షణ కల్పించాలని, అదేవిధంగా బెదిరింపులకు పాల్పడుతున్న వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఎటువంటి వారికి అండగా నిలుస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి.

**భూ కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి**

"కోర్టు ఆదేశాలు కూడా అమలు చేయలేని స్థితిలో ఉంటే ప్రజలు న్యాయం కో సం ఎవరిని ఆశ్రయించాలి? భూ కబ్జా దందాకు రాజకీయ అండ ఉంటే అది ప్రజాస్వామ్యానికి మచ్చ. వారికి న్యా యం జరిగే వరకు ఈ పోరాటం ఆగదు. "చివరి రక్త బొట్టు వరకు పోరాడు తామంటూ బాధితులు వాపోతున్నారు.

# రేషన్ డీలర్ల రూటే సపరేటు

**రాయపర్తి ఫిబ్రవరి 10 ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలో ఇష్టారాజ్యం గా రేషన్ షాపుల్లో డీలరులు పిడిఎఫ్ సన్నబియ్యం డీలర్లే కొనుగోలు చేస్తూ అదనపు ధరలతో అమ్మకాలు చేపడుతు లక్షల గడిస్తున్న అధికారులు ఆటు పక్కన చూసిన దాఖలాలు లేవని ప్రజలు గుసగుసలాడుతున్నారు.పేదవాడు కూడా ఉన్నవాళ్లతో సమానంగా గౌరవంగా బతకాలని దొడ్డు బియ్యం వద్దని సన్న బియ్యం బువ్వ తినాలని ఉద్దేశ్యం తో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం అమల్లో డీలర్లు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. సన్న బియ్యం పథకం లక్ష్యానికి గండి కొడుతున్నారు.రేషన్ షాపులు కార్డుదారులకు ఫోన్లు చేసి మరి రేషన్ బియ్యం వచ్చాయి. బియ్యం కావాలా పైసలు కావాలా రండి బియ్యం వద్దంటే పైసలు తీసుకెళ్లండి ఒక కిలో 15 రూపాయలకు కొంటున్నాం అని మరీ బాహటంగా లబ్ధిదారుల నుండి బియ్యం కొనుగోళ్లు నిర్వహిస్తున్నారు. దీంతో రేషన్ షాపు డీలర్ల వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలుగా కొనసాగుతుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. కొన్న బియ్యాన్ని బ్లాక్ మార్కెట్టు తరలిస్తూ దండిగా డబ్బులు సంపాదిస్తున్నారు. రాయపర్తి మండలంలో 40 గ్రామ పంచాయతీలు ఉండగా 37 రేషన్ షాపులు ఉన్నాయి. వీటి ద్వారా ప్రతినెల రేషన్ బియ్యంతో పాటు అన్ని సరుకులను కొనుగోలు రేషన్ షాపుల్లోనే సరుకులు విక్రయిస్తున్నారు. అగ్గిపెట్టెలు, సర్ఫులు , సబ్బులు,ఉప్పు, పప్పు చింతపండు కూడా విక్రయాలు చేస్తూ మిగతా సరుకులు కొంటేనే రేషన్ బియ్యం ఇస్తాము అంటున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బయోమెట్రిక్ విధానం అమలులో ఉన్న అటు తంబు పెట్టు రేషన్ బియ్యానికి పైసలు పట్టు అంటూ బాహాటంగానే కొనుగోలు చేస్తున్నారని ఇదేంటని ఆవేదన ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. మండలంలో మొత్తంగా 40 గ్రామపంచాయతీ లు 37 రేషన్ షాపుల ద్వారా బియ్యం పంపిణీ జరుగుతున్న ఒక్కనాడు కూడా అధికారులు తనిఖీలు చేసినా పాపాన పోలేదు అంటున్నారు. అధికారులు మండలంలో తనిఖీలు చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పిడిఎఫ్ సన్న బియ్యం పక్కదారి పట్టకుండా నియంత్రణ చేపట్టాలని బ్లాక్ మార్కెట్టు తరలిస్తున్న వారి బియ్యంని విజిలెన్స్ కమిటీ ద్వారా పట్టుకొని 6a కేసులు నమోదు చేయాలని రేషన్ బియ్యం పక్క దారి పట్టకుండా చూడాలని కనీసం నెలలో రెండు మూడు సార్లు అయినా అధికారులు రేషన్ షాపులను తనిఖీలు చేపట్టాలని కోరుతున్నారు. ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తున్న వారిపై కఠిన చర్యలు చేపట్టాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిరంతరం నిఘా చేపట్ట వలసిన అధికారులు ఎందుకు తాత్సారం వహిస్తున్నారని వెంటనే పక్కదారి పడుతున్న రేషన్ బియ్యం నియంత్రించి ప్రజలకు మేలు చేయాలని కోరుతున్నారు

# మెడికవర్ హాస్పిటల్ లో 'అడ్వాన్స్డ్ పెయిన్ మేనేజ్‌మెంట్ క్లినిక్' ప్రారంభం



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):** నగరంలోని హంటర్ రోడ్ లో గల మెడికవర్ హాస్పిటల్ లో దీర్ఘకాలిక నొప్పులతో బాధపడుతున్న రోగులకు ప్రత్యేక చికిత్స అందించేందుకు "అడ్వాన్స్డ్ పెయిన్ మేనేజ్‌మెంట్ క్లినిక్" ను ప్రారంభించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో వైద్యులు మాట్లాడుతూ ఈ క్లినిక్‌లో వెన్నునొప్పి, నరాల నొప్పి, మోకాళ్ల నొప్పి మరియు క్యాన్సర్‌కు సంబంధించిన నొప్పులతో బాధపడుతున్న వారికి ప్రత్యేక వైద్య సేవలు అందించబడతాయి. స్పెషలిస్ట్ పెయిన్ ఫిజిషియన్ డా. వాసు ప్రకాష్ మరియు కన్సల్టెంట్ క్రిటికల్ కేర్ వైద్యులు డా. దీపక్ నాయకత్వం వహిస్తున్నారు. వారు ప్రతి రోగిని సమగ్రంగా పరిశీలించి, వారి పరిస్థితికి అనుగుణంగా వ్యక్తిగతీకరించిన చికిత్స ప్రణాళికను రూపొందిస్తారు. అవసరమైతే సంబంధిత స్పెషాలిటీ విభాగాల సహకారంతో చికిత్స అందించబడుతుందని తెలిపారు. తీవ్రమైన వెన్నునొప్పి, చేతులు లేదా కాళ్లకు వ్యాపించే నరాల నొప్పి, వెన్నెముక సమస్యల వల్ల కలిగే మొద్దుబారడం లేదా బలహీనత, దీర్ఘకాలిక మోకాళ్ల నొప్పి మరియు క్యాన్సర్‌కు సంబంధించిన నొప్పులకు చికిత్స అందించబడుతుంది. అదనంగా, క్యాన్సర్ నొప్పితో బాధపడుతున్న రోగుల సౌకర్యం మరియు జీవన ప్రమాణాన్ని మెరుగుపరచడానికి పెయిన్ మరియు ప్యాలియేటివ్ మెడిసిన్ సేవలు కూడా అందుబాటులో ఉంటాయి. శస్త్రచికిత్సకు అనుకూలం కాని రోగులు, శస్త్రచికిత్స చేయించుకోవాలనుకోని వారు, ఇప్పటికే శస్త్రచికిత్స చేసినప్పటికీ నొప్పి కొనసాగుతున్న వారు మరియు క్యాన్సర్ నొప్పికి సహాయక చికిత్స అవసరమైన రోగులకు ఈ సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. ఈ క్లినిక్‌లో అడ్వాన్స్డ్ నాన్-సర్జికల్ మరియు మినిమల్లీ ఇన్వేసివ్ విధానాలు, ముఖ్యంగా రేడియోఫ్రీక్వెన్సీ అబ్లేషన్ వంటి ఆధునిక చికిత్సలు, సమగ్ర పెయిన్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా అందించబడతాయని తెలిపారు. ఈ సమావేశంలో మెడికవర్ ఆసుపత్రి వైద్యులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కవి ఏమవుతాడు

ఆవేశాక్షర శరాలను సంధిస్తూ
సమసమాజ నిర్మాణానికి అంకుశమవుతాడు
పదనెక్కిన పదమై పద్మవ్యూహాలను ఛేదిస్తూ
అభ్యుదయ పథ దిక్సూచిలా సాగుతాడు
వడిగొను వాక్య వాతూలమై వర్ణాలను మట్టిలో కలుపుతూ నిచ్చెన మెట్లను కూల్చుతాడు
గర్జించు గ్రంథమై గురివిందగింజల నిజరూపుకు నిలువెత్తు సాక్షమౌతాడు
పేకమేడల కలల సౌధాలకు పునాదియై
చెదిరిన బతుకులకు చేయూతగ నిలుస్తాడు
నిశ్శబ్ద శబ్దాల సారమై మనసు పొరలను తాకుతూ
అనంత భావావేశ ఉత్తుంగ తరంగాల సింధువవుతాడు
అక్షరమై, పదమై, వాక్యమై, గ్రంథమై రవి గాంచని చోటుకు సాగుతూ అక్షర శిల్పియై పొత్తమునేలుతాడు

కవి రచయిత
**అడ్డగూడి ఉమాదేవి,**
తెలుగు అధ్యాపకురాలు,
సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రి కళాశాల,
వరంగల్. సెల్. 9908057980

## బాలానగర "శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల" కరపత్రం ఆవిష్కరణ

- ఈ నెల 24 నుండి ఐదు రోజుల పాటు ఉత్సవాల నిర్వహణ
- భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఉత్సవాలను విజయవంతం చేయండి
- శ్రీవారి ఉత్సవ సేవా సమితి అధ్యక్షుడు గందె గోవిందరాజులు, కార్యదర్శి గుముడవెల్లి సత్యనారాయణ, సభ్యులు గందె నవీన్ కుమార్



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 20(ప్రజాజ్యోతి):** వరంగల్ నగరంలోని బట్టల బజార్ లోని ప్రసిద్ధ శ్రీ బాలా నగర వెంకటేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల కరపత్రాన్ని శుక్రవారం శ్రీవారి ఉత్సవ సేవా సమితి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉత్సవాల గురించి నిర్వాహకులు గందె గోవిందరాజులు, గందె నవీన్ కుమార్ లు వివరించారు. ఈనెల 24 మంగళవారం ఫాల్గుణ శుద్ధ సప్తమి మొదలుకొని మార్చి 1 ఆదివారం ఫాల్గుణ శుద్ధ త్రయోదశి వరకు ఉత్సవాలు జరుగునని పేర్కొన్నారు. 24వ తేదీ మంగళవారం ఉదయం సుప్రభాత సేవ, ఉత్సవ ఆరంభ స్నపనం కార్యక్రమంతో మొదలుకొని యాగశాల ప్రవేశం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించబడును. 25వ తేదీ బుధవారం స్వామివారి శేష వాహన సేవ ఈ కార్యక్రమానికి శ్రీవిల్లీ పుత్తూరు శ్రీ మణవాళమాముని సన్నిధి 23వ మఠాధిపతి, శ్రీశ్రీశ్రీ శటకోప రామానుజ జీయర్ స్వామి వారి ఉత్తరాధికారి 24వ మఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ శటకోప ముని రామానుజ జీయర్ స్వామి వారు విచ్చేసి శేష వాహన సేవలో పాల్గొని స్వామిని సేవించి భక్తులకు మంగళ శాసనములు అందజేయనున్నారు. 26న గురువారం హంస వాహన సేవ, శ్రీ సుదర్శన నారసింహ హోమం (ఇష్టి), హనుమత్ వాహన సేవ జరుగును. 27వ తేదీ శుక్రవారం జరుగు స్వామి వారి ఎదుర్కోలు ఉత్సవం, గజ వాహన సేవ, శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి తిరుకళ్యాణ మహోత్సవం ఘనంగా జరుగును. 28వ తేదీ శనివారం రోజు శ్రీ మహాలక్ష్మి హోమం, అమ్మవారి కి సారె మరియు కేరళ వాయిద్యాలు, కోలాట బృందాలచే స్వామి వారి రథోత్సవం నిర్వహించబడును. మార్చి 01 ఆదివారం రోజున ఉదయం చక్రస్నానం, మహా పూర్ణాహుతి అనంతరం సాయంత్రం స్వామి వారికి విశేషంగా జరిగే పుష్పయాగం, ఏకాంత సేవ తర్వాత ఉత్సవ పరిసమాప్తి అగును. కావున వరంగల్ నగర భక్త మహాశయులందరూ సకుటుంబంగా ప్రతి రోజు స్వామి వారి బ్రహ్మోత్సవాలలో పాల్గొని వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు పొంది, తీర్థ ప్రసాదాలను స్వీకరించగలరు. ముఖ్యంగా ప్రతి రోజు ఉదయం, సాయంత్రం జరుగు స్వామి వారి మూల మంత్ర హవనంలో సంకల్పం చేయించుకోగలరని, ఇట్టి సంకల్పం హవనం వలన ఆర్థిక ఇబ్బందులు, శారీరక, మానసిక సమస్యలు దూరం అవుతాయి. కావున సభ్యులు తప్పక సంకల్పం చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పరాశరం శ్రీనివాసచార్యులు, కార్యనిర్వాహణాధికారి యేలపాటి రత్నాకర్ రెడ్డి, శ్రీవారి ఉత్సవ సేవ సమితి సభ్యులు గందె గోవింద రాజులు, గందె నవీన్ కుమార్, పాలారపు కృష్ణ మూర్తి, రవ్వ కృష్ణమూర్తి, తౌనుపునూరి అశోక్, గుముడవెల్లి సత్యనారాయణ, అకినపెల్లి మల్లయ్య, జూలూరు పెద్ద పున్నారావు, జూలూరు కిరణ్, బెలిదే వెంకటేశ్వర్లు, యాడా వెంకటేశ్వర్లు, కాసర్ల చంద్రమౌళి, నూకా సందీప్, ఓలం గోవర్ధన్, అర్చకులు మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో "ప్రజాజ్యోతి" పత్రిక విశేష కృషి

- సామాజిక సేవకుడు, బీజేపీ సీనియర్ నాయకులు గందె నవీన్ కుమార్



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 20(ప్రజాజ్యోతి ):** ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న ప్రజాజ్యోతి దినపత్రిక పాత్ర ప్రశంసనీయమని పలువురు ప్రముఖులు అభిప్రాయపడ్డారు. శుక్రవారం నగరంలోని బట్టల బజార్ శ్రీ బాలానగర్ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ప్రజాజ్యోతి నూతన సంవత్సర క్యాలెండర్ ను పత్రిక వరంగల్ విలేఖరి ఆవునూరి కుమారస్వామి ఆధ్వర్యంలో సామాజిక సేవకుడు, బీజేపీ సీనియర్ నాయకులు గందె నవీన్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకువస్తూ, అధికార యంత్రాంగాన్ని స్పందింపజేయడంలో ప్రజాజ్యోతి ముందంజలో ఉందన్నారు. రహదారులు, తాగునీరు, పారిశుధ్యం, విద్య, వైద్య సేవలు వంటి అనేక అంశాలపై పత్రిక నిరంతరం కథనాలు ప్రచురించి ప్రజల గళంగా నిలుస్తోందని పేర్కొన్నారు. సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడమే లక్ష్యంగా ప్రజాజ్యోతి పనిచేస్తోందని, భవిష్యత్తులో మరింత బాధ్యతాయుతంగా ప్రజల సమస్యలపై పోరాటం కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో యేలపాటి రత్నాకర్ రెడ్డి, చైర్మన్ పరాశరం శ్రీనివాసచార్యులు మరియు శ్రీవారి ఉత్సవ సమితి బాధ్యులు పాల్గొన్నారు.

## ఇన్ఫోసిస్ సంస్థ ఆధ్వర్యంలో పాఠశాలకు కంప్యూటర్ల బహుకరణ



**తరిగొప్పుల ఫిబ్రవరి 20 ప్రజాజ్యోతి :** మండలంలోని కేజీబీవీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సునీత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఇన్ఫోసిస్ సాఫ్ట్వేర్ కంపెనీలో మేనేజర్‌గా పనిచేస్తున్న రాపాక స్వాతి మరియు సిఎస్అర్ కోఆర్డినేటర్ రాపాక నాగరాజు పాఠశాలకు కంప్యూటర్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింతగా అభ్యసించేందుకు కంప్యూటర్లు ముఖ్యమైన సాధనమని తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కంప్యూటర్ సౌకర్యం అందుబాటులో ఉంటే వారు పట్టణ ప్రాంత విద్యార్థులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించగలరని పేర్కొన్నారు. బాలికలు మరియు మహిళలు కంప్యూటర్ పరిజ్ఞానం నేర్చుకుంటే వారు ఆర్థికంగా ఉన్నత స్థితికి చేరడమే కాకుండా తమ కుటుంబాలను కూడా అభివృద్ధి దిశగా తీర్చిదిద్దగలరని తెలిపారు. ఈ ఆలోచనతో సుధా మూర్తి ఆశయానికి అనుగుణంగా పాఠశాలకు కంప్యూటర్లను అందజేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## ప్రైవేటు రంగంలో ఉద్యోగ అవకాశాలు స్వాద్వినియోగం చేసుకోవాలి

- ఏటూర్ నాగారం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి చిత్ర మిశ్రా

**ఏటూర్ నాగారం ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి :** సమగ్ర గిరిజన సంస్థ ఏటూర్ నాగారం ఐటిడిఏ ఆధ్వర్యంలో నిర్వహించే జాబ్ మేళా ను ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోనీ గిరిజన యువతీ యువకులు ప్రైవేటు రంగంలో ఉద్యోగ అవకాశాలు స్వాద్వినియోగం చేసుకోవాలి ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి చిత్ర మిశ్రా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మార్చి 5న గురువారం 10గంటలకు హన్మకొండ గిరిజన భవన్ నందు జాబ్ మేళా లో నిరుద్యోగ యువత 10వ తరగతి. ఇంటర్. డిగ్రీ. పీజీ. ఐటీ ఐ. డిప్లమా బీ ఫార్మసీ. ఏం ఫార్మసీ. డి ఫార్మసీ. ఏఎన్ఎం. జిఎన్ఎమ్. ఎంబీఏ. ఎంసీఏ. బీటెక్ చదివి ఉండేవలెను. విద్య అర్హత జి రాక్స్ పత్రులతో జాబ్ మేళా హాజరై ఉద్యోగ అవకాశాలు చేసుకోవాలని అన్నారు.

## మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్గా పదవి బాధ్యతలు స్వీకారం





**నర్సంపేట ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి)** నర్సంపేట బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆశీస్సులతోనర్సంపేట మున్సిపాలిటీ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా పదవి బాధ్యతలను చేపట్టడం జరిగింది. నర్సంపేట మున్సిపల్ కార్యాలయంలో వేద పండితుల మధ్య పూజ కార్యక్రమాలు నిర్వహించి బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ మాట్లాడుతూ నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సహకారంతో నర్సంపేట పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళతాం అని అన్నారు. ఎలాంటి బెషజలం లేకుండా నర్సంపేట మున్సిపాలిటీలోని 30 వార్డులకు అన్ని రకాలుగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందిస్తామని తెలియచేశారు. నర్సంపేట మున్సిపాలిటీ ఛైర్పర్సన్ గా బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా నర్సంపేట పట్టణ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## పుష్కర ఘాటును పరిశీలించిన అడిషనల్ కలెక్టర్



**వెంకటాపురం,ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి) :**ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని రామచంద్రపురం పుష్కర ఘాటును ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ జిల్లా,మండల అధికారులతో కలిసి పరిశీలించారు.గోదావరి పుష్కరాలు 2027 జూన్ 26 నుండి జూలై 7 వరకు 12 రోజుల పాటు జరగనున్నాయి.12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఈ పుష్కరాలకు ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది.ఎంతోమంది భక్తులు పుణ్య స్నానాలను ఆచరించి ప్రార్ధనలు చేస్తారు.శుక్రవారం పుష్కర ఘాటును పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ వివిధ శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు.ఆర్ అండ్ బి రోడ్డు నుండి,పుష్కర ఘాట్ వరకు సిసిరోడ్డు నిర్మాణం,విద్యుత్ సరఫరా గురించి చర్చించారు.అనంతరం పాత్రపురం రైతువేదిక వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ..నూతనంగా ఎన్నికైన సర్పంచులకు శనివారం నుండి జరిగే శిక్షణ తరగతులకు అందరూ హాజరు కావాలని ఆదేశించారు.పంచాయితీల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించి అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.గ్రామపంచాయతీ నిధుల విషయంలో తప్పిదాలు జరిగితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.ఎండాకాలం ప్రారంభమైనందున నీటి ఎద్దడి రాకుండా అధికారుల ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు.గ్రామపంచాయతీలలో ఏ సమస్య ఉన్న వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ వేణుగోపాల్,మండల అభివృద్ధి అధికారి జిమ్మిలాల్,సర్కిల్ ఇన్స్పెక్టర్ ముత్యం రమేష్,సబ్ ఇన్స్పెక్టర్ కొప్పుల తిరుపతిరావు,మండలంలోని వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు,సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు,వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హాస్టళ్లలో మౌలిక సదుపాయాలు కరువు

- కంపు కొడుతున్న మరుగుదొడ్లు
- పట్టించుకోని సంబంధిత అధికారులు
- ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు





**వెంకటాపురం,ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి) :**భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎ స్ఎఫ్ఐ)ఆధ్వర్యంలో ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని ఎస్టీ హాస్టళ్ళను శుక్రవారం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జాగటి రవితేజ,టిఎల్ రవి పరిశీలించారు.ప్రభుత్వ హాస్టళ్లలో బాత్రూంలు, మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉండడంతో విద్యార్థులు కాలకృత్యాలకు బయటకు వెళ్తున్నారని అన్నారు.ఫ్యాన్లు సరిగా పనిచేయడం లేదని దీనివల్ల దోమకాటుకు గురై విద్యార్థులు టైఫాయిడ్,మలేరియా,డెంగ్యూ వంటి వ్యాధులకు గురయ్యే అవకాశం ఉందని అన్నారు.హాస్టల్లో తాగునీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.విద్యార్థులు అనారోగ్యాలకు గురైతే ఏటీడబ్ల్యుఓ పూర్తి బాధ్యత వహించాలని అన్నారు.నిరుపేదలైన ఎస్సీ,ఎస్టీ,బీసీ నిరుపేదలైన విద్యార్థులు ప్రైవేట్ స్కూల్లో,కాలేజీల్లో చదువుకునే స్థోమత లేక ప్రభుత్వ హాస్టల్లో ఉండి చదువుకుంటున్నారని,ఏజెన్సీలో దళితులు,ఆదివాసి బిడ్డలకు మౌలిక వసతు లు కల్పించకుండా సంబంధిత అధికారులు ఏం చేస్తున్నారని మండిపడ్డారు. వెంటనే సమస్యలు పరిష్కరించకపోతే విద్యార్థులను అంతా ఏకం చేసి పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

# బంజారాలకు రిజర్వేషన్ కల్పించిందే కాంగ్రెస్ పార్టీ

- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి





**నర్సంపేట ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి)** నర్సంపేట ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి,జిల్లా కలెక్టర్ సత్యశారద,నర్సంపేట బంజారా బిడ్డలకు రిజర్వేషన్ కల్పించిందే కాంగ్రెస్ పార్టీ అని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. నర్సంపేట పట్టణంలోని సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయ ఆవరణలో నిర్వహించిన సేవాలాల్ జయంతి వేడుకులకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వర్గీయ ప్రధాని ఇందిరాగాంధీ బంజారా బిడ్డలను ఎస్టీ జాబితాలో చేర్చి వారి జీవితాల్లో వెలుగులు నింపింది అని అన్నారు.నూతనంగా ఎన్నికైన గిరిజన సర్పంచులు, కౌన్సిలర్లకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే శుభాకాంక్షలుతెలియచేసారు, సేవాలాల్ మహారాజ్ ను స్పూర్తిగా తీసుకొని రాజకీయాల్లో మరింత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.గిరిజనుల సంక్షేమానికి అనేక పథకాలను ఇప్పటికే ప్రవేశ పెట్టామని,3500 ఇందిరమ్మ ఇండ్లు గాక నియోజకవర్గంలో ఎస్టీలకు ప్రత్యేకంగా మరో 250 ఇండ్లు అందించామని అన్నారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్, ఆర్డీఓ ఉమా రాణి,జిల్లా గిరిజన సంక్షే మ అధికారి నారాయణ రెడ్డి,సేవాలాల్ ఉత్సవ సమితి చైర్మెన్ గోపాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి సహస్రను ఆశీర్వదించిన కాట్రపల్లి గ్రామ సర్పంచ్

- రాపాక పద్మ బ్రహ్మచారి ప్రశాంత్



**రాయపర్తి ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి:**వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన చిడిమిల్ల సతీష్–శోభ దంపతుల కుమార్తె సహశ్ర నూతన వస్త్ర ఫల పుష్ప అలంకరణ కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించడం జరిగింది. ఏ కార్యక్రమంలో గ్రామస్తులు కుటుంబీకులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ మ్యాపింగ్ పరిశీలించిన అధికారులు

- చిలకమ్మ నగర్ లో స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ ప్రక్రియ

**ఖానాపురం /ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి ):**ఖానాపూర్ మండలం చిలకమ్మ నగర్ లో శుక్రవారం స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ లో భాగంగా ఇంటింటికి సర్వే చేపడుతూ ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియ చేపట్టారు. ఈ మ్యాపింగ్ ప్రక్రియను తహశీల్దార్ రమేష్, ఎంపీడీవో అద్వైత, ఏఎస్ఓ సుగుణ క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు హాజరయ్యారు. గ్రామంలోని పోలింగ్ కేంద్రం నెంబర్ 107 లో 2002 ఓటర్ జాబితా లో ఉన్న ఓటరుకు వారి పిల్లలను (సంతతి) అనుసంధానం చేశారు. ఈ ప్రక్రియ చేపట్టడానికి అధికార యంత్రాంగం మొత్తం 16 బృందాలుగా ఏర్పడి 3 గంటలలో పూర్తి చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఆర్ఐ గాయత్రి, ఎఆర్ఐ స్వామి, జిపిఓ లు నాగరాజు,రమేశ్, మహేందర్, అనిల్, వెంకటేశ్వర్లు, స్వరూప, స్వప్న, హైమావతి, గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేష్, బిఎల్ఓ రవి, అంగన్వాడీ టీచర్, ఆశ వర్కర్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్

- మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్



**నర్సంపేట ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి ):** నర్సంపేట మున్సిపాలిటీకి చెందిన 19వ వార్డు వాస్తవ్యులు మార్కండేయ కాలనీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పనులు చేపట్టి నేడు ప్రారంభోత్సవం చేసుకుంటున్న లబ్ధిదారులు కొంగ రజిత–రాజు దంపతుల ఆహ్వాన మేరకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన నర్సంపేట మున్సిపాలిటీ చైర్ పర్సన్ శ్రీమతి పెండెం శ్రీలక్ష్మీరామానంద్ రిబ్బన్ కటింగ్ చేసి నూతన ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించడం జరిగింది, అనంతరం రజిత–రాజు దంపతులు మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ ని శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో 19వ వార్డు కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, 4వ వార్డు కౌన్సిలర్ బీరం భరత్ రెడ్డి, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, 18వ వార్డు ఇంచార్జ్ లాక్కార్స్ రమేష్, పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్, దేవోజ్ హేమంత్,తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన సర్పంచ్ గుగులోత్ స్వప్న విజయ్



**రాయపర్తి ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి :**వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రానికి చెందిన మర్రి సోమనర్సయ్య సారమ్మ దంపతుల కుమారుడు రాకేష్ అఖిల వివాహము రాయపర్తి మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించగా వివాహ వేడుకలలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన జతరం తండా గ్రామ సర్పంచ్ గుగ్గులోత్ స్వప్న విజయ్. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు గ్రామస్తులు స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

# అక్కల్‌చెడలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే దొంతి శంకుస్థాపన





**చెన్నారావుపేట ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి)** నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా చెన్నారావుపేట మండలం అక్కల్‌చెడ గ్రామంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యేకు మహిళలు ఘనస్వాగతం పలికారు.సీడీఎఫ్ నిధుల నుండి 10 లక్షల రూపాయలతో మంజూరైన డ్వాక్రా మహిళా భవనానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రజా పాలన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. మండలంలోనే మొదటి ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే, లబ్ధిదారులు తేజవత్ భద్రు–భవాని దంపతులను అభినందించారు. పేదల సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమైందని ఆయన అన్నారు. గ్రామస్తుల తాగునీటి సౌకర్యం కోసం స్థానిక సర్పంచ్ భూక్య బుజ్జి సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించి, ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ...గత ప్రభుత్వం మాటలతో కాలక్షేపం చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం చేతల్లో చూపిస్తోంది. వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ ఇళ్లతో మహిళల, పేదల ముఖాల్లో చిరునవ్వు చూడటమే మా ధ్యేయం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారులు ఎంపీడీవో వెంకట శివానంద్, తాసిల్దార్ ఆబిద్ అలీ, ఎస్సై రాజేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల సమాఖ్య ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బైక్ దొంగల ముఠా అరెస్టు 14 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

- ముగ్గురు మైనర్లు సహా ఐదుగురు అదుపులోకి





**ఎల్కతుర్తి ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి ):**వరంగల్ కమిషనరేట్ పరిధిలో ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడుతున్న ముఠాను ఎల్కతుర్తి పోలీసులు గుట్టురట్టు చేశారు. ఐదుగురు వ్యక్తుల ముఠాను అరెస్టు చేయగా వారిలో ముగ్గురు మైనర్లు ఉన్నారు. వారి వద్ద నుంచి సుమారు రూ.4 లక్షల 69 వేల విలువైన 14 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సిఐ పులి రమేష్ మాట్లాడుతూ, పట్టుబడిన నిందితుల్లో షేక్ సల్మాన్ (19) వరంగల్ ఉర్స్ కరీమాబాదుకు భూక్య చందులాల్ (28) మహబూబాద్ జిల్లాకు చెందినవారు మరో ముగ్గురు మైనర్లు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. హనుమకొండ లోని కాపు వాడ అలంకార్ రాయపూర ప్రాంతాల్లో నివసిస్తూ పరస్పరం స్నేహం ఏర్పరచుకున్న నిందితులు సులభంగా డబ్బు సంపాదించాలని ఉద్దేశంతో చోరీలకు పాల్పడ్డారు. పార్కు చేసి హ్యాండిల్ లాక్ చేయని ద్విచక్ర వాహనాలను లక్ష్యంగా చేసుకొని వరంగల్ కమిషనరేట్ పరిధితో పాటు కరీంనగర్ జిల్లా హుజరాబాద్ జమ్మికుంట ప్రాంతాల్లో మొత్తం 14 వాహనాలను చోరీ చేసినట్లు విచారణలో తేలింది. ఎల్కతుర్తి గ్రామంలో నమోదైన రెండు కేసులపై ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిందితులను గుర్తించారు. ఉదయం ఎల్కతుర్తి వద్ద వాహన తనిఖీల్లో ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా చోరీలను అంగీకరించారు. వారి సమాచారంతో హనుమకొండ రాయపుర ప్రాంతంలో దాచిన వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆపరేషన్ లో ప్రతిభ కనబరిచిన ఎస్ఐ అక్కినపల్లి ప్రవీణ్ కుమార్ ఏఎస్ఐ ఉబేదుల్లా, శంకర్ హెడ్ కానిస్టేబుల్ విటల్ రావు, పోలీస్ సిబ్బంది బక్కయ్య, అఖిల్, సుమన్, గణేష్, వీఖిల్, రంజిత్, స్వరూపలను ఉన్నతాధికారులు అభినందించారు.

## బైక్ పై నుంచి పడి వ్యక్తి మృతి



**చెన్నారావుపేట ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి ):** పెళ్ళికి వెళ్తుండగా బైక్ పై నుంచి పడి ఓ వ్యక్తి మృతి చెందిన విషాద ఘటన మండల కేంద్రంలోని లింగగిరి సమీపంలో చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...చెన్నారావుపేట మండలము లింగగిరి గ్రామానికి చెందిన ఓరుగంటి నర్సింగరావు (55) అనే వ్యక్తి కందిగడ్డ తండాలో జరుగుతున్న ఒక పెళ్ళికి బైక్ పై బయలుదేరారు. లింగగిరి – కందిగడ్డ మార్గ మధ్యలో ప్రయాణిస్తుండగా, ఆయనకు అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో బైక్ పై నుంచి కింద పడిపోయారు. ఈ ప్రమాదంలో ఆయన అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. నర్సింగరావు మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## రేగ కాంతారావును కలిసిన విఆర్కే పురం సర్పంచ్ రమ్య



**వెంకటాపురం ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి ):**ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని విఆర్కేపురం సర్పంచ్ డి రమ్య గ్రామపంచాయతీ సర్పంచ్ గా గెలిచిన తర్వాత మొదటిసారిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావును శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా రేగ కాంతారావు మాట్లాడుతూ..వచ్చే రెండున్నర సంవత్సరాల తర్వాత రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని,నాయకులు,కార్యకర్తలు ఏమి ఆధైర్య పడాల్సిన అవసరం లేదు ఎప్పుడైనా మేము మీకు అండగా ఉంటామని అన్నారని తెలిపారు.

## స్థానిక ఎన్నికల్లో బిసిలకు అధిక సీట్లు కేటాయించాలి

- బిసి సంక్షేమ సంఘం మండల ఇంచార్జీ జక్కం రాజేందర్



**మల్హర్, ఫిబ్రవరి 20 ప్రజాజ్యోతి:** రానున్న ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల్లో అధిక జనాభా కలిగిన బిసి వర్గాలకు అధిక స్థానాలను కేటాయించాలని మండల బిసి సంఘం ఇంచార్జి జక్కం రాజేందర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం తాడిచెర్ల లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడా రు. మండలంలో ఉన్న ఎంపీటీసీ స్థానాల్లో అధిక సంఖ్యలో బిసిలకు కేటాయించి జెడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలను బిసిలకు రిజర్వేషన్ చేయాలని కోరారు. మేం ఎంతో మాకంతా అని స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన బిసిలకు సామాజిక న్యాయం చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

## కొయ్యూరు లో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



**మల్హర్, ఫిబ్రవరి 20 ప్రజాజ్యోతి :**కొయ్యురు ఉప సర్పంచ్ లకావత్ సవేందర్ ఆధ్వర్యంలో శుక్రవారం పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు, మత పెద్దలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి పండ్లు పంపిణీ చేశారు. కులమతాలకు అతీతంగా ప్రతీ ఒక్కరు సోదర భావంతో మెలగాలన్నారు. పవిత్ర రంజాన్ మాసం ప్రారంభ రోజున తన వంతుగా ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు ఎండి అయూబ్ ఖాన్, మోర్సబ్, హోలీ, జాకీర్, అతిక్, షారుక్ ఖాన్, ఫెరోజ్ ఖాన్, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ పదవీ బాధ్యతలు స్వీకారం



**వర్ధన్నపేట ఫిబ్రవరి 20, ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట నూతన మున్సిపల్ చైర్మన్‌గా పాలకుర్తి సారంగపాణి, వైస్ చైర్మన్‌గా నేతావత్ శీభా రాణి–రాజేందర్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు నూతన చైర్మన్, వైస్ చైర్మన్ చేత పదవీ స్వీకారం చేయించి శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు.పదవీ స్వీకారానికి ముందు చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు పూజా కార్యక్రమాలు నిర్వహించగా వేద పండితులు ఆశీర్వాదాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, వర్ధన్నపేట పట్టణ సమగ్ర అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పారదర్శకత, ప్రజల భాగస్వామ్యం, సమర్థవంతమైన పాలనతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అధికారులు, కౌన్సిలర్లు సమన్వయంతో పనిచేసి వర్ధన్నపేటను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యేకు, సహకరించిన కౌన్సిలర్లకు చైర్మన్ సారంగపాణి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బెజ్జం పాపారావు, నూనవత్ కమిలి, మాలోత్ దేవేందర్, చిలువేరు రమ, తుమ్మల అరుణ, తిరుపెల్లి వాణి, మున్సిపల్ చైర్మన్ సుధీర్, జిల్లా పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, పట్టణ అధ్యక్షుడు మైస సురేష్, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజీరెడ్డి, టౌన్, మండల నాయకులు, యువత, మహిళలు, జిల్లా, మండల, డివిజన్, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.